


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..


WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 191 ఆదివారం19 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

### స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్



- ఢిల్లీలో ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- స్వదేశీయంగా తయారైన సెమీకండక్టర్ వేఫర్‌ను సభలో ప్రదర్శన
- భారతదేశ డేటా దేశ సరిహద్దుల లోపలే ఉండాలని స్పష్టీకరణ
- అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేస్తున్న భారత్
- ప్రపంచ చిప్ డిజైనర్లలో 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారని వెల్లడి

**ఢిల్లీఅక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**
భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో మిగతా 2లో...

## భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన..

### పంజాబ్ వరద బాధితులకు హామీ

**అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**
పంజాబ్ రాష్ట్రంలో వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. పాకిస్థాన్ సరిహద్దుల్లోని గురుదాస్‌పూర్ జిల్లా నంగ్లీతో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. పంజాబ్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా 2 వేలకు పైగా గ్రామాలు నీట మునిగాయి. ంమిగతా 2లో...






# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

### త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం


- ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందచేస్తాం
- త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి
- గ్రూప్-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**
నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మిగతా 2లో...



## ఎపి ఉద్యోగులకు దీపావళి కానుక

- పెండింగ్‌లో ఒక డిఎ ఇవ్వడానికి అంగీకారం
- ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు
- గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టిందని విమర్శ



**అమరావతి,అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం పడుతుంది. మిగతా 2లో...

## తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు...

### భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు

- ప్రభుత్వ పీజీ వైద్య కళాశాలల్లో 102 ఎండీ సీట్ల పెంపు
- ఆమోదం తెలుపుతూ జాబితా విడుదల చేసిన ఎన్ఎంసీ
- మొత్తం 1376కు చేరిన ప్రభుత్వ పీజీ సీట్ల సంఖ్య
- అత్యధికంగా హైదరాబాద్ ఈఎస్ఐ లో 23 సీట్ల పెంపు
- ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్ వంటి కీలక విభాగాల్లో పెరిగిన సీట్లు
- మరో 50 డీఎన్‌బీ సీట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు


2లో.

## భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

### ఆఫ్ఘన్‌తో సంబంధాలు తెంచుకుంటున్నట్లు పాక్ ప్రకటన

- భారత్‌కు ఆఫ్ఘనిస్థాన్ తొత్తుగా మారిందన్న పాక్ రక్షణ మంత్రి
- పాక్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశం
- సరిహద్దు ఘర్షణలు, వైమానిక దాడుల నేపథ్యంలో ముదిరిన వివాదం

**ఢిల్లీఅక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**
పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించబోమని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. కాబూల్ ప్రభుత్వం.. భారత్, తెహ్రీక్-ఇ-తాలిబన్ మిగతా 2లో...



# బిసి బంద్ విజయవంతం



- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు

**హైదరాబాద్,అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**
బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. మిగతా 2లో...



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలసీతారామన్


2లో.

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన


2లో.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# తెలంగాణలో వైద్య విద్యార్థులకు తీపి కబురు..

## భారీగా పెరిగిన ప్రభుత్వ పీజీ సీట్లు




**ఢిల్లీఅక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో పోస్ట్–గ్రాడ్యుయేట్ (పీజీ) వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 9 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా 102 ఎండీ సీట్లను పెంచుతూ శుక్రవారం కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ కళాశాలల్లో మొత్తం పీజీ సీట్ల సంఖ్య 1,274 నుంచి 1,376కు పెరిగింది. ఇది వైద్య విద్య ఆశావహులకు గొప్ప అవకాశంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.
తాజాగా పెరిగిన సీట్లలో హైదరాబాద్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి కళాశాలకు అత్యధికంగా 23 సీట్లు కేటాయించారు. ఆ తర్వాత నల్గొండ వైద్య కళాశాలకు 19, రామగుండం, సూర్యాపేట కళాశాలలకు చెరో 16 సీట్లు లభించాయి. నిజామాబాద్, సిద్దిపేటలలో ఎనిమిది చొప్పున, ఉస్మానియా, నిమ్స్, మహబూబ్‌నగర్‌లలో నాలుగేసి చొప్పున సీట్లు పెరిగాయి. మొత్తం 16 ఎండీ కోర్సుల్లో ఈ సీట్ల పెంపు జరిగింది. ముఖ్యంగా ఆర్థోపెడిక్స్‌లో 16, పీడియాట్రిక్స్‌లో 14, అనస్థీషియాలో 12, గైనకాలజీలో 10 సీట్లు పెరిగాయి. ఉస్మానియా ఆసుపత్రిలో కొత్తగా ఎండీ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 4 సీట్లకు అనుమతి లభించింది.
రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను బలోపేతం చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, ఈ ఏడాది మరో 50 డీఎన్‌బీ (డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్) పీజీ సీట్లను ఏర్పాటు చేయడానికి కసరత్తు ప్రారంభించింది. భద్రాచలం, గజ్వేల్, కింగ్‌కోఠి, మిర్యాలగూడ, పెద్దపల్లి ఏరియా ఆసుపత్రుల్లో రేడియాలజీ, జనరల్ మెడిసిన్ వంటి కీలక విభాగాల్లో ఈ సీట్లను తీసుకురావాలని వైద్య ఆరోగ్య శాఖ భావిస్తోంది.ఇదే క్రమంలో, వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో సూపర్ స్పెషాలిటీ (డీఎం) సీట్ల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఎన్ఎంసీకి పంపినట్లు తెలిసింది. వీటికి త్వరలోనే అనుమతి లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది.

# గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

(మొదటి పేజి తరువాయి)
ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం" అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. "ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయి" అని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి. మన దేశంలోని ప్రతిభావంతులకు ఇక్కడే అవకాశాలు లభించేలా చూడాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి సంబంధించిన డేటా భౌగోళికంగా దేశ సరిహద్దుల్లోపలే ఉండాలని ఆయన గట్టిగా చెప్పారు. డిజిటల్ క్రెడిట్, వేగవంతమైన మొబైల్ డేటా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్) వంటివి భారతదేశ డిజిటల్ వృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# బిసి బంద్ విజయవంతం

(మొదటి పేజి తరువాయి)
ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్
నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**ఢిల్లీఅక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):** ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది
దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదవిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

# ఏపీ అభివృద్ధి అజెండాగా..
# మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

(మొదటి పేజి తరువాయి)
ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్ ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.
ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు.పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు.వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

## అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

హైదరాబాద్,**అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త)::** సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

(మొదటి పేజి తరువాయి)
పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థతో కలిసి తమ దేశంపై కుట్ర పన్నుతోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లందరూ తక్షణమే తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని ఆయన ఆదేశించారు.ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. ఇటీవల తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ భారత్‌లో ఆరు రోజుల పాటు పర్యటించిన నేపథ్యంలో పాక్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఇరు దేశాల మధ్య 48 గంటల కాల్పుల విరమణ ముగిసిన వెంటనే పాక్ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరు దేశాల ప్రతినిధులు ఖతార్‌లోని దోహాలో సమావేశం కానున్న నేపథ్యంలో కాల్పుల విరమణను పొడిగించినట్లు తెలుస్తోంది.

# ఎపి ఉద్యోగులకు దీపావళి కానుక

(మొదటి పేజి తరువాయి)
పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఏ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీ కే వెళ్తుందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.


# భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన..

(మొదటి పేజి తరువాయి)
నాలుగు లక్షల మందికి పైగా ప్రజలు నష్టపోయారు. బీఎస్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.వరదల వలన తీవ్రంగా నష్టపోయిన గురుదాస్‌పూర్ జిల్లాలో పర్యటించిన అనంతరం బండి సంజయ్ ఈ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించారు. నాంగ్లీతో పాటు సమీపంలోని సరిహద్దు గ్రామాల ప్రజలను కలుసుకుని, రైతులను పరామర్శించినట్లు తెలిపారు."కేంద్ర ప్రభుత్వం నుంచి మీరు వచ్చారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎవరూ మమ్మల్ని పరామర్శించడానికి రాలేదు" అని స్థానిక రైతులు తనతో మొరపెట్టుకున్నారని బండి సంజయ్ వెల్లడించారు.అక్కడి రైతుల ఆవేదనలో నిజం ఉందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో పరిస్థితిని పరిశీలించామని, విధి నిర్వహణ బాధ్యతాయుతమైనది అని పేర్కొన్నారు.ప్రకృతి కోపం గురుదాస్‌పూర్‌ను దెబ్బతీసిందని బండి సంజయ్ పేర్కొన్నారు. వరదల కారణంగా ఇళ్లు దాదాపు 20 అడుగుల లోతు మునిగాయని, వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ వరదల వలన పాకిస్థాన్ పోస్టులు ధ్వంసమయ్యాయని, కానీ మన సైన్యం వరద బాధితులకు రక్షణగా నిలిచిందని కొనియాడారు. పంజాబ్ ప్రజలను కేంద్రం ఆదుకుంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

# నవగ్రహ శివలింగ ప్రతిష్టాపనకు నగదు అందజేత

## విధి నిర్వహణలో ఎక్కడున్నా ఆలయ అభివృద్ధికి తోడుంటాం
## -సిఐ రాజగోపాల్ గౌడ్

**గణపురం/అక్టోబర్18 (జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలో ని ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శని త్రయోదశి సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అదే విధంగా కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ అష్ట బలిపీఠ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా గణపురం వాస్తవ్యులు బూర రజిత రాజగోపాల్ గౌడ్ సి ఐ పర్వతగిరి దంపతులు 10116 రూ ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి రూ నగదుగా ఇవ్వడం జరిగింది సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన గ్రామాన్ని కొలిచిన స్వామివారిని మరవకుండా ప్రతిష్టాపన కార్యక్రమంలో నా వంతుగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ భటిక స్వామి బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ మాదాసు అర్జున గౌడు ఉయ్యాల బిక్షపతి గౌడ్ దయ్యాలభద్రయ్య పాండవుల భద్రయ్య మోటపోతుల రాజన్న గౌడ్ గోరంటల రాజన్న గుప్త పాల్గొన్నారు



# బీసీ బంద్... మధ్యహ్నం నుంచి కదిలిన సత్తుపల్లి డిపో బస్ లు.



**సత్తుపల్లి/అక్టోబర్18(జర్నలిస్ట్ వార్త):** బీసీ బంద్ కారణంగా తెల్లవారుజామున 3:40నుంచి డిపో కి పరిమితమైన సత్తుపల్లి ఆర్టీసీ బస్సులు మధ్యాహ్నం నుంచి బస్ సర్వీస్ లు నడపడం జరిగింది. డిపో మేనేజర్ ఉటుకురి సునీత పర్యవేక్షణలో ముందుగా ఖమ్మం కు ఆర్డినరీ సర్వీస్ ను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత షెడ్యూలు ప్రకారం బస్ లు నడిచాయి. బంద్ కారణంగా ఉదయం సుమారు 80 సర్వీస్ లు రద్దు కావడం తో డిపో కి ఆదాయం తగ్గింది. క్రమేణా ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు బస్టాండ్ కు చేరుకున్నారు. మధ్యహ్నం తర్వాత ఒక్కొక్క వ్యాపార, వాణిజ్య సముదాయాలు తెరిచారు.

# వ్యవసాయ పనిముట్లు కొరకు దరఖాస్తు ఫారాల సేకరణ



**తల్లాడ/అక్టోబర్18(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద తల్లాడ మండలంకు గాను చేతి పంపులు, బ్యాటరీ మ్యానువల్ పంపులు,పవర్ స్ప్రేయర్స్, తైవాన్ పంపులు,పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, గడ్డి కట్టలుకట్టె యంత్రం రాయితీ మీద కేటాయించడం జరిగింది . దీనికి గాను 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది. తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండితాజుద్దీన్
(రైతు వేదిక తల్లాడ)అప్లికేషన్లు తీసుకోబడును. చిన్న, సన్నకారు(ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు(5ఎకరాలు పైన ఉన్న రైతులు) 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. దీనికి కావాల్సిన పత్రాలు.దరఖాస్తు ఫారం1ఆధార్ కార్డు ప్రతి2 పట్టాదారు పాస్ బుక్కు ప్రతి3) రైతు యొక్క ఫోటోలు(2) మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని ఏ ఈ ఓ ,లను కాని మండల వ్యవసాయ అధికారి ని కాని సంప్రదించగలరు

# స్విఫ్ట్ పత్తి రకం తో అధిక లాభాలు..




**తల్లాడ/అక్టోబర్18(జర్నలిస్ట్ వార్త):** రాశి సీడ్స్ వారి స్విఫ్ట్ రకంతో రైతులు అధిక లాభం పొందవచ్చునని రాశి సీడ్స్ ఏరియా మేనేజర్ రమణ కుమార్ అన్నారు. శనివారం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గోవిందు శ్రీనివాసరావు పత్తిచేలో రాశి సీడ్స్ వారి ఆధ్వర్యంలో స్విఫ్ట్ పత్తి రకం పై తల్లాడ మండల పరిధి లోని రైతులతో అవగాహనా ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో ముఖ్య అతిధిగా వచ్చిన కంపెనీ ఏరియా మేనేజర్ ఎం రమణ కుమార్ మాట్లాడుతూ స్విఫ్ట్ పత్తి రకం దగ్గర కాపుతో, దగ్గర కాయలతో ముందుగా కాపుకు వస్తుందని తెలియచేసారు.స్విఫ్ట్ సాగు చేసిన రైతులు మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాలను తట్టుకుని మిగిలిన రకాల కంటే అధిక కాపుకలిగి, మొదటి తీతలోనే ఎక్కువ దిగుబడి వస్తుందని. ఈ రకం రెండవపంటకు గా ఉంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో కంపెనీ సిబ్బంది, గ్రామ పెద్దలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయపర్తి లో బీసీ బంద్ ప్రశాంతం



**రాయపర్తి/అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):** బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు వివిధ ప్రధాన రాజకీయ పార్టీ ల నేతలు శనివారం బంద్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి నిరసనలు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కిరణ దుకాణాలు,స్కూల్,కాలేజీలను బంద్ చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి



**రాయపర్తి/అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని డిఆర్డిఓడిఆర్డిఏ రామ్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని మైలారం,తిరుమలాయపల్లి,జగన్నాథపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ డిఆర్డిఓ డిఆర్డిఏ రేణుక దేవి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో కాంటాలు నిర్వహించి రైతులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి పి ఎం దాసు, ఏపీఎం రవీందర్, సీసీలు స్వామి,సుధాకర్, ఎంఎస్ అధ్యక్షులు నిరజ, వివో ఏలు నాగమణి,చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**బయ్యారం/అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ మార్క్ ఫెడ్ సౌజన్యంతో బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ కె. ఆదినారాయణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కజొన్న పండించిన రైతులకు ప్రభుత్వం క్వింటాకు 2400 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని,నాణ్యత ప్రమాణాలు అనుసరించి మొక్కజొన్నలను ఎండబెట్టి పూర్తిగా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని తెలిపారు.అలాగే రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,పంట ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని కోరారు.అంతే కాదు రైతులు దళారుల మాయలో పడకుండా కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేగళ్ల సురేందర్,తుడుం రాజేష్,గట్ల అనుష, రేగళ్ల గణేష్,ఉప్పరపల్లి వెంకటేష్,రైతులు సత్యం,వెంకన్న,అజయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బయ్యారం మండల వ్యాప్తంగా నిరసనలు.



**బయ్యారం/అక్టోబర్ 18( జర్నలిస్ట్ వార్త):**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బిసి సంఘాల రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా గంధంపల్లి సెంటర్ లో,బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్,బిఆర్ఎస్,బీజేపీ,వామపక్ష పార్టీలు,కుల సంఘాల నాయకులు బంద్‌కు మద్దతుగా ఇల్లందు-మహబూబాబాద్ హైవే రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్య,వ్యాపార,వాణిజ్య,అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూక్యా ప్రవీణ్ నాయక్,తుమ్మల శ్రీనివాస్,గంగుల సత్యనారాయణ,నాయిని శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్, రామారావు,కురియాల చంద్రయ్య,ఆకుల వెంకటేశ్వర్లు,నామ బాబురావు,నాయిని శ్రీనివాస్ రెడ్డి,క్రాంతి,రేపాకుల వెంకన్న,నీలారపు సంపత్,కీర్తి ఉదయ్,రామకోటి,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతత వాతావరణంలో స్వచ్ఛందంగా బంద్








**గణపురం/అక్టోబర్18 (జర్నలిస్ట్ వార్త):** బీసీ లకు 42% రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఘనపురం మండలకేంద్రంలో కొనసాగుతున్న బంద్. బీసీ జేఏసీ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బంద్ సంపూర్ణ మద్దతు తెలిపి స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్న విద్యాసంస్థలు, పట్టణ వ్యాపారవెత్తలు. బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ యాదవ్ మండల కన్వీనర్ బత్తిని శివ శంకర్ గౌడ ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, బీసీ జేఏసీ జిల్లా యువజన నాయకులు పోశాల మహేష్ గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్, జిల్లా యువజన నాయకులు ఓరుగంటి కృష్ణ, బీసీ సంఘం నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చాడ కిష్టస్వామి, కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఇంజపెల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రత్నం రవి, డీఎస్పీ జిల్లా కార్యదర్శి కండె రవి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, ముదిరాజ్ యువ నాయకులు బోళ్ళ శ్రీకాంత్, రజక సంఘం



జిల్లా నాయకులు నేరెళ్ల రాజు, ఏగోళం రమేష్ గౌడ్, కాంబత్తుల ప్రభాకర్, మైనార్టీ జిల్లా నాయకులు సైదు, మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, బొడిగ సుధాకర్ గౌడ్, డీఎస్పీ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ అమలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క సంకల్పం.

**తల్లాడ/అక్టోబర్18(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ తల్లాడ పట్టణం శనివారం జరిగిన బీసీ సంఘాల బంద్ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్మాట్లాడుతూతెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగింది. ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర



హైకోర్టు ద్వారా స్టే విధించడం బాధకరమన్నారు కాపా సుధాకర్ .ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయం కోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42% రిజర్వేషన్లు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించిన చట్టసభలో ఆమోదించి తీర్మానం చేసినప్పటికీ బిజెపి కేంద్ర ప్రభుత్వం దానిని తుంగలో తొక్కిందని కాపా సుధాకర్ అన్నారు. ఏది ఏమైనా సరే బీసీల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతటి దూరమై వెళ్తుందని ఈ సభా ముఖంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జక్కంపూడి కృష్ణమూర్తి కుమారుడు జక్కంపూడి కిషోర్, భూక్య అంజి కాటికి కిరణ్ ,దిరిజాల సత్యనారాయణ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జమాల్ తదితరులు పాల్గొనడం జరిగింది

# మండలంలో కొమరం భీమ్ విగ్రహాల ప్రతిష్టాపన కోసం భూమి పూజ.



**బయ్యారం/అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**మండలంలో ఆదివాసీ పోరాట హక్కుల సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసి ఆరాధ్యుడైన కొమరం భీమ్ విగ్రహాలను స్థాపించేందుకు మిరియాల పెంట, కంబాలపల్లి గ్రామాలలో శనివారం తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల శివకుమార్ అధ్యక్షతన భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి భూమి పూజ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం మట్టితవ్వి పూలు,పసుపు,కుంకుమ జల్లి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆదివాసీ హక్కులు,చట్టాలపై చైతన్యవంతం చేయటానికి గ్రామాల్లో ఆదివాసి ప్రజలందరూ కూడా పార్టీల కతీతంగా ఆదివాసి మహిళలు, విద్యార్థులు,యువకులు,ప్రజలందరూ కూడా ఐక్యంగా నిలబడి కంబాలపల్లి
మిర్యాల పెంట గ్రామాల్లో కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేయుటకు అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,మండల నాయకులు అలెం కృష్ణ,మూల మధుకర్ రెడ్డి,చీమల గోపాల్,బొల్లి మన్సూర్,వాసవి నాగేశ్వరరావు,అల్లూరి నరేష్,గుంట కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధం చేయాలి

### బంద్ విజయవంతం చేసిన ప్రజలకు బీసీ సమాజానికి ధన్యవాదాలు

### నేదునూరి జ్యోతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు -తోట బిక్షపతి, సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి

**హనుమకొండ, బ్యూరో /అక్టోబర్18 (జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా కల్పించాలని బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్‌కు విస్తృత స్పందన లభించింది. ఈ బంద్‌ను విజయవంతం చేసిన ప్రజలకు, వ్యాపార, విద్యా, వాణిజ్య సంస్థలకు బీసీ సమాజం తరఫున ధన్యవాదాలు తెలిపారు సిపిఐ నాయకులు నేదునూరి జ్యోతి, తోట బిక్షపతి. శనివారం హనుమకొండ వెయ్యిస్థంభాల గుడి నుంచి కాజీపేట రైల్వేస్టేషన్ వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేదునూరి జ్యోతి మాట్లాడుతూ%-% "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించి బిల్లును గవర్నర్‌కు పంపినా, గవర్నర్ దానిని పెండింగ్‌లో ఉంచడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని వ్యాఖ్యానించారు. హైకోర్టు ఇచ్చిన స్టే ఆదేశాలు మెజారిటీ బీసీ వర్గాలకు అన్యాయమని ఆమె అభిప్రాయపడ్డారు. గవర్నర్, న్యాయవ్యవస్థలు ఎగువ కులాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆమె ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం



వెంటనే అఖిలపక్ష బృందాన్ని ప్రధాని వద్దకు తీసుకెళ్లి ఒత్తిడి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి కే.శివాజీ, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యేషబోయిన శ్రీనివాసు, మునిగాల బిక్షపతి, అశోక్ స్టాలిన్, జిల్లా సమితి సభ్యులు కొట్టే వెంకటేష్, గుంటి రాజేందర్, రాజు, సిపిఎం నాయకులు చొక్కయ, దుగ్గెల తిరుపతి, వీరన్న, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అక్కెనపల్లి బాలరాజు



**స్టేషన్ ఘన్ పూర్/అక్టోబర్ 18 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని తాటికొండ గ్రామంలో పండుగ రాజు గుండెపోటుతో, తెల్జూరి ఎల్లమ్మ అనారోగ్యం ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు అక్కేనపల్లి బాలరాజు శనివారం తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం గ్రామానికి చేరుకొని మృతుల కుటుం బాలను పరామర్శించారు. బాధితకుటుంబాలకు మనో ధైర్యాన్ని అందివ్వడమే ద్యేయంగా పండుగ రాజు, తెల్జూరి ఎల్లమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి, అట్టి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున 100 కిలోల బియ్యం అందిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కేనాపెల్లి భిక్షపతి, మేకల మలేష్ యాదవ్, ఎడమ కట్టమల్లు, దాసరి మొండాయ్య, మరపాక మనోహర్, సాదం కుమార్, ఎడమ కుమార్, ఎడమ రమేష్,లునావత్ జయపాల్,పిడుగు రవి యాదవ్,గుగులోత్ సమ్మన్న, సాయిరెడ్డి బాలరాజు, నీల కుమార్,నీలా శ్రీను, పెరబో యిన కుమార్ యాదవ్,కుంబోజు సాంబరాజు,దాసరి యాదగిరి యాదవ్, ఎసర్ల సాంబరాజు యాదవ్,బండ రాకేష్, ఎడమ బీమి,తెల్జూరి రాజు,వేముల కుమార్, ముంత ఆంజనేయులు, తెల్జూరి సాగర్,యర కుముర య్య పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో బిజెపి నేతపై దాడి ఖండన

### ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే సమస్యల పరిష్కారం సాధ్యమన్న పొంగులేటి సుధాకర్ రెడ్డి

**సత్తుపల్లి/అక్టోబర్18(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్ పై జరిగిన దాడిని బిజెపి సీనియర్ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులు చేయడం పద్ధతి కాదని, సమస్యలను శాంతియుతంగా చర్చల ద్వారానే పరిష్కరించాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే ఉద్దేశంతో జి.ఓ. నంబర్ 9 విడుదల చేసిన నేపథ్యంలో, కొంతమంది కాంగ్రెస్ నాయకులు హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టు ఆ జి.ఓ.ను కొట్టివేయగా, ఆ తీర్పుపై సుప్రీంకోర్టులో ఆపిల్ చేసినా, సుప్రీంకోర్టు కూడా హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది. ఈ నేపథ్యంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రిజర్వేషన్లు ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్టబద్ధంగా, శాంతియుతంగా సాధించాలి. కొట్లాటలు, హింసాత్మక చర్యలతో సాధించేది ఏమీ లేదు" అని స్పష్టం చేశారు.



దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని ఆయన పేర్కొన్నారు. "ప్రస్తుతం దేశ ప్రధాని బీసీ వర్గానికి చెందినవారు. కేంద్ర కేబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు ఉన్నారు. రాష్ట్రపతి గిరిజన మహిళ. మహిళలకు 33% రిజర్వేషన్, ఈడబ్ల్యూఎస్ వర్గానికి 10% రిజర్వేషన్ కల్పించినది బిజెపి ప్రభుత్వమే. తమిళనాడు తరహా రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలన్నా, బిజెపి పూర్తి సహకారం అందిస్తుంది" అని తెలిపారు.
అలాగే సత్తుపల్లిలో బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడిని ఖండిస్తూ ఒక గిరిజన నాయకుడిపై దాడి చేయడం తగదు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల కోసం బంద్ కార్యక్రమంలో ఎక్కడా అపశ్రుతులు చోటుచేసుకోలేదు. కేవలం సత్తుపల్లిలోనే కొంతమంది కావాలనే బిజెపి కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం తీవ్రంగా తప్పు" అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారం చట్టపరమైన మార్గాల్లో, కోర్టుల తీర్పుల ప్రకారం మరియు పార్టీల మధ్య సమన్వయంతోనే సాధ్యమని సుధాకర్ రెడ్డి పునరుద్ఘాటించారు. "హింసకు దూరంగా ఉండి, సంభాషణల ద్వారా సమస్యలు పరిష్కరించాలి. ప్రజాస్వామ్యమే నిజమైన మార్గం" అని ఆయన స్పష్టం చేశారు.

# నల్లబెల్లి గ్రామంలో షాపులు స్కూలు బంద్

## బీసీ రిజర్వేషన్ చట్టం చెయ్యాలి...

### -టీపీసీసీ సాంస్కృతిక సేన వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు బిర్రు సురేందర్

### -గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్










**వర్ధన్నపేట/అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):** బీసీ రిజర్వేషన్ ను చట్టబద్ధత కల్పించాలని టీపీసీసీ సాంస్కృతిక సేన వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు బిర్రు సురేందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ అన్నారు. శనివారం అన్ని పార్టీల నాయకులతో కలిసి స్వచ్ఛందంగా నల్లబెల్లి గ్రామంలోని షాపులు, ప్రభుత్వ స్కూల్ లను బందు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు నల్లబెల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బందులో పాల్గొన్నట్టు తెలిపారు. బీసీ రిజర్వేషన్ చట్టం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు గ్రామంలోని అన్ని పార్టీ నాయకుల తో కలిసి ఈ బంద్ కార్యక్రమాని విజయవంతం చెయ్యడం జరిగిందన్నారు. టీపీసీసీ సాంస్కృతిక సేన వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు బిర్రు సురేందర్ మాట్లాడుతూ బీసీల కళలు సహకారం కావాలంటే రాజకీయ ఆర్థిక సమానత్వం కోసం రిజర్వేషన్ తప్పనిసరిగా అవసరమన్నారు. ఈ బందుకు మద్దతు తెలుపుతూ సహకరించే ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిర్రు భాస్కర్ మండల నాయకులు నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆరెల్లి నాగరాజు దోమకొండ ప్రభాకర్ శ్రీపాది శ్రీనివాసు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాటికాయల సురేష్ జాఫర్ దోమకొండ ఈశ్వర్ చెంగల స్వామి దోలి సతీష్ తంగేళ్ల భాస్కర్ కాంగ్రెస్ కమిటీ నాయకులు అఖిలపక్ష నాయకులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ లో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి...

### మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి



**వర్ధన్నపేట/అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**బీసీ రిజర్వేషన్ లో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి అన్నారు.
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం బీసీ బిల్లు కొరకు చేపట్టిన బంధు కార్యక్రమానికి వర్ధన్నపేట టిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపి బందులో పాల్గొనడం జరిగిందని తెలిపారు. వ్యాపార సంస్థలు, పాఠశాలలు, వాహనదారులు, స్వచ్ఛందంగా బందులో పాల్గొని సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జి చింతల యాదగిరి,, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, వైస్ ఎంపీపీ చోప్పరి సోమయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాలా.కుమారస్వామి, మాజీ దేవస్థానం చైర్మన్ సిల్వర్ కుమార, సీనియర్ నాయకులు తుమ్మల.యాకయ్యా,ఎంపీటీసీ గోదిషల.శ్రీనివాస్,మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,పూజారి.రఘు,బాణోతు.శ్రీను, అంబటి.యెల్లాస్వామి,కన్జర్ల రవీందర్,ఎండి రహీం,పొనుగోటి.చందర్ రావు,గజ్జెల.నవీన్, మన్నూరు సోము,భూక్య రామన్న,పిట్టల రాజు,మైస వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల గోదాంలో భారీ అగ్నిప్రమాదం

**సంగారెడ్డి అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**
అందోల్ మండలం సంగుపేట శివారులో ఏర్పాటు చేసిన కటకం వేణుగోపాల్కు చెందిన టపాసుల గోదాంలో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భారీ శబ్దంతో పేలుళ్లు సంభవించగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో అక్కడ పనిచేసేవారు స్థానికులు భయంతో పరుగులు తీశారు. స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. గోదాంలో తగిన జాగ్రత్త చర్యలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు.



# బీసీల రిజర్వేషన్ చట్టబద్ధంగా రిజర్వేషన్ కల్పించాలి



**తల్లాడ/అక్టోబర్18(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం నిర్వహించిన తెలంగాణ బంద్‌కు భారతీయ జనతా పార్టీ పూర్తి స్థాయి మద్దతు ప్రకటించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించాలని, బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు పిలుపునిచ్చిన ఈ బంద్‌లో భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ గట్టిగా పాల్గొని బందును విజయవంతం చేసింది. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు గారి సూచనలతో, తల్లాడ పట్టణంలో భాజపా నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి, బీసీల హక్కుల కోసం గళమెత్తారు. బంద్ సందర్భంగా షాపులు, హెూటళ్లు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను మూసివేయించడంతో తల్లాడ పట్టణం పూర్తిగా బంద్‌గా మారింది.ప్రభుత్వం బీసీలను పట్టించుకోని తీరుపై భాజపా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.బీసీలకు న్యాయం చేయకుండా పాలన కొనసాగిస్తున్న కసాయి ప్రభుత్వానికి ఇది ఒక హెచ్చరిక బంద్‌గా మారిందని భాజపా నాయకులు వ్యాఖ్యానించారు. ఈ బంద్ కార్యక్రమంలో భాజపా తల్లాడ మండలాధ్యక్షులు చల్లా నాగులు, నాయకులు ఆపతి వెంకట రామారావు, గాదె కృష్ణారావు, పెరిక కిరణ్, తమ్మిశెట్టి కృష్ణ, చల్లా నరేష్, సంగీతం సాయి చంద్, పులి వెంకటేశ్వర్లు, ఉదయగిరి రామారావు పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, దారెల్లి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం మండల అధ్యక్షుడు శ్రీనివాసరాజు, బొడ్డు కృష్ణ, నార పోగు ప్రసాద్ కూడా పాల్గొని బీసీల న్యాయానికి ఐక్యంగా నిలిచారు.

# బీసీ రిజర్వేషన్ కై జరిగిన బంద్ లో .. కాంగ్రెస్ , బీజేపీ నేతల మధ్య తీవ్ర ఘర్షణ







**సత్తుపల్లి/అక్టోబర్18(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో 56% బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు రద్దు చేయడం పట్ల నిరసిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ తో సత్తుపల్లి పట్టణంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. బీసీ సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం అన్ని రాజకీయ పార్టీలు కలిసి జేఏసీ ఏర్పాటుకు బీసీ సంఘం ప్రయత్నించింది. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీని జేఏసీలో కలిపితే మేము మద్దతు నుంచి తప్పుకుంటామని కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు బీసీ సంఘం నాయకులతో చర్చలు జరిపాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు సంబంధం లేకుండా వామపక్షాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బంద్ నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానంతో బంద్ నిర్వహించారు. ఈ క్రమంలోనే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ 42 శాతం బిల్లుకు మద్దతుగా సత్తుపల్లి పట్టణంలో బస్టాండ్ సమీపంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, బీజేపీ పార్టీ ర్యాలీలు అడ్డుకోవడంతో పాటు కేంద్రంలో మీ పార్టీ బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం రాష్ట్రంలో మీరు ర్యాలీ నిర్వహించడం ఏమిటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. దీనికి బీజేపీ పార్టీ బీసీ లకు ఎప్పుడు వ్యతిరేకం కాదని, బీసీ లను సరైన గుర్తిపు తెచ్చింది మా పార్టీ అన్నారు.దీంతో ఇరు పార్టీల మధ్య తీవ్రవివాదం చోటు చేసుకుంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య తోపులాట జరిగింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయేలాగా భద్రతా చర్యలు చేపట్టారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య వివాదం, ఘర్షణలో బీజేపీ పట్టణ అధ్యక్షులు విజయ్ తీవ్రగాయాలతో అస్వస్థతకు గురికాగా సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. దీంతో సత్తుపల్లి బీసీ బంద్ తో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సత్తుపల్లిలో ఎప్పుడు ఏం జరుగుతుంది అని స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయ పార్టీలు కాంగ్రెస్ ,బిజెపిలకు బిసి బందులో పాల్గొనే అర్హత లేదు

## కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లను మోసం చేస్తున్నవి

## కాంగ్రెస్ ,బిజెపి రెండు జాతీయ పార్టీల వల్లనే బీసీ లకు రిజర్వేషన్ అందడం లేదు

**నర్సంపేట అక్టోబర్ 18( జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ రూరల్ మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ. మాట్లాడుతూ

రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి నేటి బీసీ బందు కార్యక్రమంలో పాల్గొనడం సిగ్గుచేటు, వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ఈ రెండు పార్టీలు రాజీనామా చేయాలి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను రాజకీయ ,విద్య, ఉద్యోగాలలో అవకాశం కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి నేడు వాటిని అమలు చేయడానికి చిత్తశుద్ధి లేకుండా బీసీల పైన కపట ప్రేమను చూపిస్తున్నవి కోర్టులలో చెల్లని రాజ్యాంగ విరుద్ధమైన జీవోలను ,ఆర్డినెన్స్ లను, బిల్లులను తీసుకువచ్చి బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ద్వారా చేయాల్సిన కులగనను, అశాస్త్రీయంగా రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం ద్వారా చేపట్టి దానిని పబ్లిక్ డొమైన్ లో పెట్టకుండా, కాలయాపన చేసి బీసీలకు రిజర్వేషన్లు అందకుండా కుట్ర చేసింది కాంగ్రెస్ పార్టీ.

అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన బిల్లులను ఆర్డినెన్స్ను గవర్నర్ మరియు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగానే కుట్రపూరితంగా జీవో 9 ని తీసుకువచ్చి రిజర్వేషన్ ప్రక్రియకు ఆటంకం కలిగించింది కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ల ఎన్నికలలో లబ్ధి పొందడం కోసం హడావుడిగా రిజర్వేషన్ ప్రక్రియను చేసి బీసీల ఆత్మస్థైర్యాన్ని, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసింది కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గత 70 సంవత్సరాలుగా



అధికారంలో ఉన్న బిజెపి,కాంగ్రెస్ పార్టీలు పార్లమెంట్ లో చట్టం చేయకుండా ,9 వ షెడ్యూల్లో బీసీల రిజర్వేషన్ అంశాన్ని చేర్చకుండా రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్ లను కల్పించకుండా అడ్డుతున్న పార్టీలుఅసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ లకు మద్దతు తెలిపి గవర్నర్ వద్ద, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న ఆర్డినెన్స్,బిల్లులను క్లియర్ చేయకుండా రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మరో జాతీయ పార్టీ బిజెపి..రాజకీయ ,విద్య ,ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లభించే వరకు బిఆర్ఎస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుంది.. తెలంగాణ బీసీ సమాజం రిజర్వేషన్ల కోసం చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్ బిజెపి రెండు జాతీయ పార్టీలకు పాల్గొనే అర్హత లేదు..42 శాతం బీసీల రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీలు తిరుగుబాటు చేయాలి .ఈ రెండు ప్రభుత్వాల మెడలు వంచాలి.. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ,ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు కూడా పార్లమెంట్లో బీసీల కోసం చట్టం తీసుకురావాలి రిజర్వేషన్ కల్పించాలిఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు, రూరల్ పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్లు , మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు ,పట్టణ పార్టీ బాధ్యులు, రూరల్ పార్టీ బాధ్యులు అనుబంధ సంఘాల బాధ్యులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు. విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# భూపాలపల్లిలో మోకాళ్లపై నిలబడి బీసీ జర్నలిస్టుల నిరసన.






**భూపాలపల్లి/అక్టోబర్18 (జర్నలిస్ట్ వార్త):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం బీసీ జర్నలిస్టులు మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బందు పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో బీసీ జర్నలిస్టులు బీసీ జేఏసీ కి మద్దతు తెలుపుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు సామల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయని,బీసీలను అయోమయానికి గురిచేస్తున్నాయని అన్నారు.జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లలో తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీలందరూ ఏకం కావాలని చెప్పారు. వివిధ పార్టీలు,వివిధ సంఘాలలో ఉన్న బీసీ లందరూ బయటకు వచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని,అందుకు బీసీ జర్నలిస్టుల మద్దతు కూడా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టులు ఎడ్ల సంతోష్,తడుక సుధాకర్,శేఖర్ నాని,పాలకుర్తి మధు,తోట శ్రీనివాస్,అడ్డగట్ల శ్రీనివాస్,జగన్,క్యాతం వెంకటేశ్వర్లు తో పాటు తోటి జర్నలిస్టులు,తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

**హనుమకొండ/అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**



నేడు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మంకాళి యాదగిరి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ హనుమకొండ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణం,పబ్లిక్ గార్డెన్ లోనేడు ఉదయం 10:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. ఆవిలయ్య హాజరుకానున్నారు, కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రాష్ట్ర శాఖ ప్రతినిధులు, ఆయా జిల్లాల శాఖల అధ్యక్ష,కార్యదర్శులు, కార్యవర్గం సమయం పాటిస్తూ హాజరై సమీక్ష సమావేశాన్ని (రివ్యూ మీటింగ్ ను ) విజయవంత%శీ% చేయాలని మనవి, మీటింగ్ 5 నుండి 10 నిమిషాల తేడాతో ప్రారంభమవుతుంది, 12:45 గంటల తరువాత హాజరైన ఫలితం లేదు,దూర ప్రయాణాలు చేసే గౌరవ సభ్యులకు సహకరిద్దాం- సమయపాలన పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి అందరు హాజరై విజయ వంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

# బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ ఉద్యమకారుల మద్దతు


**ఖమ్మంబ్యూరో/అక్టోబర్18 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ బంద్ జరుగుతున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అందులో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ బీసీ ప్రజలు తమ న్యాయమైన హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాటాలు చేస్తున్నారని తెలంగాణలో అగ్రవర్ణాల కంటే ఎక్కువగా ఉన్న బీసీల ఓటు బ్యాంకు కోసం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా బీసీల ఊసే ఎత్తకపోవడంతో రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఏకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకి 42% రిజర్వేషన్లు ఇవ్వాలని సంఘాలు పట్టుబట్టి. పోరాటాలు చేయడంతో తప్పని పరిస్థితుల్లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా బీసీల




న్యాయమైన డిమాండ్ కు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణమైన మద్దతు తెలియజేసాయి. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్ర బిజెపి ప్రభుత్వ పరిధిలోకి పంపించింది. వెను వెంటనే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఢిల్లీ జంతర్మంతర్లో ఒక ధర్నా చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. కనీసం నైన్త్ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించాలని పార్లమెంటు సమావేశాలలో ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడించలేకపోయారు. వీరి బలహీనతల వల్ల బీసీ రిజర్వేషన్లలో ముస్లింల వాటా ఎంత..? ఎలా చేర్చుతారు? అని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం సరికాదని సోమయ్య అన్నారు. ఇదే బిజెపి ప్రభుత్వం వెనుకబడిన అగ్రవర్ణాల కోసం ఆగ మేఘాల మీద ఉన్న జనాభా కంటే కూడా 10% రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. దశాబ్దాల తరబడి చట్టసభల్లో వెనుకబాడుతనం, విద్యలో వెనుకబాటు తనం, ఆర్థికంగా వెనుకబాటు తనంతో నలిగిపోతూ. బీసీలు తమకు న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్ల కోసం పోరాడుతుంటే.బీసీ రిజర్వేషన్లలో ముస్లింల వాటా ఎలా ఉంది. అనే కుంటి సాగు చూపుతూ బిజెపి ప్రభుత్వం బీసీ ప్రజల నోట్లో మట్టి కొట్టుతుందని సోమయ్య మండిపడ్డారు. సామాజిక సమానత్వం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం నిలవదని సమాజాన్ని మేల్కొల్పిన అంబేడ్కర్ మాటలను గౌరవించి బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని ఆయన అన్నారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు తరహా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బత్తుల సోమయ్య డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు తెలంగాణ ఉద్యమకారులు ఐక్యవేదిక ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంటుందని బత్తుల సోమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అంగిడి బిక్షం, అంబాల రామారావు, కాలింగ్ గురవయ్య, కుక్క సత్యం, బొల్లికొండ పాపయ్య, కూరపాటి కృష్ణమూర్తి, వడిత్యా రాజేష్ నాయక్, షేక్ అబ్జల్, కుర్రి ముత్తయ్య, అశోక్ సింగ్, వడ్డేబోయిన వెంకటేశ్వర్లు, టీ. గోవిందు, రామాంజనేయులు, గుమ్మ సీతమ్మ, బిక్షమా చారి, అంగోతు రామ్మూర్తి, మంగీలాల్, బోయిన రామనాథం, మస్తాన్, దొప్ప వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, పుల్లయ్య, ఎర్ర వెంకటేశ్వర్లు, జయమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ చట్టం చెయ్యాలి

## -మామిండ్ల చెన్నయ్య యాదవ్



**వర్ధన్నపేట/అక్టోబర్ 18(జర్నలిస్ట్ వార్త):**బీసీ రిజర్వేషన్ చట్టం చెయ్యాలనిజాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్ అన్నారు. శనివారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం కొరకై ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతే అనే నినాదంతో దేశంలోనే కుల గణనకు నాంది పలికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల గణనను విజయవంతంగా పూర్తి చేసి దాని ఆధారంగా 52 శాతం ఉన్న బీసీ జనాభాకు ఆధారంగా బీసీలకు 42శాంతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో రాజకీయంగా విద్య ఉద్యోగ పరంగా రిజర్వేషన్ కల్పించాలని స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ తో ఆర్డినెన్స్ , రాష్ట్ర అసెంబ్లీలో పంచాయతీరాజ్ చట్టం బిల్లును బీసీ బిల్లు ఆమోదించి గవర్నర్ కు రాష్ట్రపతికి పంపినప్పటికీ కూడా మూడు నెలలు గడుస్తున్నా ఇంకా దాన్ని కాలయాపన చేయడం ద్వారా బీసీలు నష్టపోతున్నారని తెలుసుకొని ప్రత్యేక జీవో ద్వారా ఎన్నికలకు వెళ్లడం జరిగింది దాన్ని కొంతమంది కావాల్సి కొని అడ్డుకోవడం జరిగింది. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై ప్రేమానురాగాలు ఉంటే వారి అభివృద్ధి కోరుకున్నట్లయితే వెంటనే రాష్ట్రపతి గవర్నర్ బిల్లులను ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును చేర్చాలని అన్నారు.